# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 25-02-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-02-25 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-02-26 | 2022-02-27 | 2022-02-28 | 2022-03-01 | 2022-03-02 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.8 | 34.5 | 34.3 | 34.5 | 34.1 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 17.2 | 17.3 | 17.5 | 17.8 | 17.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 82 | 80 | 78 | 76 | 78 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 45 | 48 | 51 | 49 | 47 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.0 | 4.0 | 4.0 | 4.0 | 5.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 90 | 120 | 120 | 90 | 100 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 4 | 2 | 3 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 34-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 17-18 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం మామిడిలో తామర పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఫిప్రోనిల్ 2 గ్రా. (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగ పంటలో పొగాకు లద్దె పురుగు నివారణగా థయోడికార్బ్ 1.5-2 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగ పంటలో పొగాకు లద్దెపురుగు ఎక్కువయ్యి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ 1.5 – 2 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చేసుకోవాలి. |
| వరి | ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నందున వరిలో ఆకుముడుత ఆశించే అవకాశం వుంది. నివారణకు మోనోక్రోటోఫాస్ @ 1.6 మి.లీ. (లేదా) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. /లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణంలో వరిలో సుడిదోమ ఆశించే అవకాశం వుంది. నివారణగాబుప్రొఫెజిన్ @ 1.5 మి.లీ. (లేక) ఇతోఫెన్ ప్రాక్స్ @ 2 మి.లీ. (లేక) డైనోటేఫ్యురాన్ @ 2.5 మి.లీ./లీ. (లేక) ఐసోప్రోథయోలిన్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. దోమ తీవ్రత అధికంగా ఉంటె పైమెట్రోజిన్ @ 0.6 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేయాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున టమోట పంటలో సూది పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కోరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మిరప | ప్రస్తుతం మిరపలో పైముడుత మరియు క్రింది ముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జాలాన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మామిడి | ప్రస్తుత వాతావరణం మామిడిలో తామర పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఫిప్రోనిల్ 2 గ్రా. (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |